సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 32 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం | 14.05.2025



# ప్రజా సంక్షేమమే లక్ష్యం

- దేశంలో ఎక్కడా లేని పథకాలు ప్రవేశపెట్టినం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**మహబూబాబాద్, మన చౌరాస్తా :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ నెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని, గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు పథకం తీసుకొస్తున్నామని తెలిపారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని లక్ష్మీనరసింహపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకు రాబోతున్నట్టు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచన లో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించద ని అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివ రించారు.ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపు సెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్ర త్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించా మన్నారు. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తు న్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగభాగం గా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించింది, పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తు న్నాం అన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సం బంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఎమ్మె ల్యేలు డాక్టర్ భూక్య మురళి నాయక్, రామ్ దాస్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకే, అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి, సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేష్, మూల మధుకర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి పెట్టాలి

- మాజీ మంత్రి హరీశ్‌రావు

2



## విద్యార్థులకు అర్థమయ్యేలా భోదన చేయాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

3



## మటన్ ముక్క గొంతులో ఇరుక్కుని..

- వృద్ధుడి మృతి

3




# పాలించడం అంత సులువు కాదు

- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగుల కొరత
- రైతుల ఆత్మహత్యలకు మీరే కారణం
- ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తి పోసినంత సులువు కాదని.. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి సారించాలని.. రైతుల కష్టాలను తీర్చాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రైతులను గాలికి వదిలేసి.. అందాల పోటీలు నిర్వహిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగులను సమకూర్చడంలో ప్రభుత్వం వైఫలయ్యం చెందిందన్నారు. ధాన్యాన్ని లారీలకు ఎక్కించే హమాలీలను సమకూర్చడంలో విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో, గొప్పగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమంటూ ధ్వజమెత్తన్నారు. గత అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వంలో తరుగు తీమయని చెప్పారని.. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జెట్టి రాజు అనే రైతు క్వింటాల్‌కు పది కిలోలు తరుగు తీస్తున్నారని ఆత్మహత్య చేసుకున్నాన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో రైతులు ఆందోళన చేపట్టారన్నారు. తాలు, తరుగు పేరుతో రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వేసిన తూకం కంటే మిల్లర్లు తక్కువ ధాన్యాన్ని చూపుతూ రైతులకు నష్టం కలిగిస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించడానికి 34 రోజులు, మిల్లుల దగ్గర అన్‌లోడ్ చేయడానికి మరిన్ని రోజులు ఆలస్యం జరుగుతందని.. ఫలితంగా రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేనద వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ ట్రక్ షీట్ విధానం అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పినా ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. పండిన పంటను అమ్ముకోవడానికి రైతులు 10 10 రోజులు కొనుగోలు కేంద్రాల్లో వేచి చూడాల్సిన దుస్థితి ఎదురైందని.. ఈ ప్రభుత్వం మాటలు ఘనం చేతలు శూన్యం అంటూ విమర్శలు గుర్పించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల రోజుల తరబడి ఎండలో వేచి చూడడం వల్ల రైతులు పిట్టల్లా రాలిపోతున్నారన్నారు. మే 13న మహబూబాబాద్ జిల్లా పోచంపల్లిలో గగులోతు కిషన్ మృతి చెందారని, 15న జగిత్యాల జిల్లా కథలాపూర్‌లో జలపతి రెడ్డి చనిపోయారని తెలిపారు. ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు చెర్లపాలెంలో హనుమండ్ల ప్రేమలత మృతి, ఏప్రిల్ 22న నెల్లికుదురు మండలం మదనతుర్తిలో బిర్రు వెంకన్న, 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరులో చింతకింది హనుమయ్య మృతి చెందారన్నారు. ధాన్యపు రాశులే సాక్షంగా.. కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ప్రభుత్వపు హత్యలేనన్నారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే హత్యలేనని ఆరోపించారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అందాల పోటీల మీద పోలీస్ కమాండ్ కంట్రోల్, జూబ్లీహిల్స్ ప్యాలస్‌లో రివ్యూలు పెడుతున్నారని.. సెక్రటేరియట్ ముఖం కూడా ముఖ్యమంత్రి చూడడం లేదని విమర్శించారు. రైతు సమస్యలపై ఎందుకు ముఖ్యమంత్రి రివ్యూ పెట్టడం లేదని ప్రశ్నించారు. బ్రవరి నెలలో కట్టాల్సిన రైతు బీమా ప్రీమియం కట్టకపోవడం వల్ల చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు వివిధ జిల్లాల్లో ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా జటప్రోలులో అకాల వర్షానికి తడవడంతో రైతులు రాస్తారోకో చేశారని.. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలని డిమాండ్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు లేకపోవడంతో రైతులు సిరిసిల్లసిద్దిపేట రహదారిపై ధర్నా చేశారని చెప్పారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల మార్కెట్ యార్డు వద్ద వర్షాలకు వేలాది బస్తాల వరి, మొక్కజొన్న ధాన్యం తడిసిందని.. కాంటా జాప్యం, తరలింపు ఆలస్యాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఎర్వ చింతల్‌లో తూకంలో మోసాలపై పీఏసీఎస్ నిర్వాహకులను రైతులు ఘోరావ్ చేసి తక్షణ చర్యలకు డిమాండ్ చేశారని తెలిపారు. రైతులు ఎండకు ఎండి వానకు తడిచిపోతుంటే ఎందుకు ప్రభుత్వం మొద్దు నిద్రపోతున్నదని.. ప్యాలెస్‌లో అందాల పోటీలపై రివ్యూలా..రa మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసినా రైతులకు ఏమో మోసమా మండిపడ్డారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అయినా అమలు చేశారా? అంటూ నిలదీశారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలకు రాహుల్ గాంధీ సాక్ష్యమన్నారు. రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతులకు ఇచ్చిన హామీలపై ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమని ముఖ్యమంత్రి అడిగితే ఢిల్లీకి వెళ్తే చెప్పులు ఎత్తుకెళ్లే వారిలా చూస్తున్నారని.. ఎవ్వడు నమ్మి అప్పు ఇవ్వట్లేదు అంటున్నారన్నారు. చివరికి పాకిస్తాన్‌ని నమ్మి అప్పు ఇస్తున్నారు కానీ రేవంత్ రెడ్డిని నమ్మి అప్పు ఇవ్వడం లేదన్నారు. ప్రతిపక్షం మీద బురదజల్లబోయి నువ్వు తీసుకున్న గోతిలో నువ్వేపడ్డావు అంటూ మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదని.. ఇప్పటికైనా ముఖ్యమంత్రి పాలనపై దృష్టి సారించి, రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లో లారీలు అందుబాటులో ఉంచాలి

**అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చనపేట మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పరిశీలించారు. ఆలింపూర్, కొడవటూర్ కేంద్రాల ధాన్యాన్ని వెంటనే లారీలలో నింపి పంపాలని లారీ కాంట్రాక్టర్లను ఆదేశించారు. కొనుగోలుకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఆటంకాలను గుర్తించి వాటిని అధిగమించి త్వరగా పనులు పూర్తయ్యాలా చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐటి కమిషనర్ విషయంలో కీలక అంశాలు

**లంచంగా రూ.2.5కోట్ల విలువైన ప్లాట్ రిజిస్ట్రేషన్**

**హైదరాబాద్, మన చౌరాస్తా :** ఇటీవల ముంబయిలో సీబీఐకి చిక్కిన హైదరాబాద్ ఆదాయపు పన్ను కమిషనర్ జీవన్‌లాల్ కేసు దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. అతను రూ.70 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సంగతి తెలిసిందే. ముంబయికి చెందిన ఎన్‌డీ డబ్ల్యూ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.2.5కోట్ల విలువైన ప్లాట్‌ను లంచంగా తీసుకున్నట్లు తేలింది. ఖమ్మం జిల్లాకు చెందిన బినామీ దండెల్ వెంకటేశ్వరుల పేరిట ఆ ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేయించినట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా ముంబయిలోని మరో రెండు సంస్థల నుంచి రూ.35 లక్షలు లంచం తీసుకున్నట్లు సీబీఐ గుర్తించింది. ఈ సొమ్మును హవాలా ద్వారా స్వీకరించినట్లు దర్యాప్తు బృందం ఆధారాలు సేకరించింది. షాపూర్జీ పల్లోంజీ నిర్మాణ సంస్థ ట్యాక్సేషన్ ఫైల్ పెండిరగ్‌ను క్లియర్ చేసేందుకు రూ.1.20 కోట్లు లంచం డిమాండ్ చేసినట్లు సీబీఐకి స్పష్టమైన సమాచారం ఉంది. ఇద్దరు మధ్యవర్తుల ద్వారా రూ.15 లక్షలు లంచం తీసుకున్న జీవన్ లాల్.. మరో రూ.70 లక్షలు తీసుకుంటుండగా పక్కా ఆధారాలతో సీబీఐ అధికారులు పట్టుకున్నారు. ఈ వ్యవహారంలో మొత్తం 15 మందిపై సీబీఐ అధికారులు కేసులు నమోదు చేశారు. లంచం ఇచ్చిన వారిని కూడా నిందితులుగా చేర్చారు.

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

**భద్రాద్రి కొత్తగూడెం, మన చౌరాస్తా :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్‌లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ వికాసం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు.

Local News



# విద్యార్థులకు అర్థమయ్యేలా భోదించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచి గుణాత్మక విద్య అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం నుంచి ఐదు రోజులపాటు.. స్థానిక క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి టీచర్స్ వృత్యంతర శిక్షణ (జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రభుత్వ, ఆదర్శ, తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ కొడకండ్ల, కేజీబీవీ పాఠశాలల టీచర్) ల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠ్యంశాల బోధనలో విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహద పడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ తీసుకున్న శిక్షణ మెలుకువలను పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. సిలబస్ పూర్తి చేయడమే కాదు.. విద్యార్థులకు ఎంత మేరకు అర్థం అయ్యిందో కూడా ఉపాధ్యాయులు చూడాలన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ప్రతి వృత్తిలో మెలకువలు సాధించడానికి తప్పనిసరి అని అలాంటి శిక్షణలు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఏఎంవో బి.శ్రీనివాస్, కోర్సు కోర్స్ ఇంచార్జిలు మల్లికార్జున్, యాదగిరి, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వెరిఫికేషన్ స్పీడప్ చేయాలి



**జనగామ, మన చౌరాస్తా :** ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ స్పీడప్ చేయాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం ఆయన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫెరెన్స్ హాల్ నుంచి అన్ని మండలాల స్పెషల్ అధికారులతో, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ పీడీ, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారులు, ఎస్సీ కార్పొరేషన్, ఎల్ డి ఎమ్, అన్ని మండలాల ఎంపీడీవోలు, క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకి సంబంధించిన లబ్ధిదారుల వెరిఫికేషన్ మండలాల వారీగా ఎంత మేరకు జరిగిందని.. క్షుణ్ణంగా వివరాలు అడిగారు. అలాగే వెరిఫికేషన్ అయిన వాటిలో ఎన్ని దరఖాస్తు లను ఆన్‌లైన్ లో నమోదు చేసారని అడిగి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ అధికారులతో సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల వారీగా ఉన్న లక్ష్యానికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ఎంత మందివి సిబిల్ స్కోర్ చెక్ చేశారు ఇంకా ఎంత మందివి చేయాలి అని తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం గా పూర్తి చేసి అర్హులకి సంక్షేమ ఫలాలను అందించాలన్నారు.

# కంఠమేశ్వరాయానికి రూ.50 వేల విరాళం

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** లింగాలఘణపురం మండలం నేలపోగులలో గౌడ కులస్తులు నిర్మిస్తున్న కంఠమేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.50 వేల విరాళం అందజేశారు. గ్రామానికి చెందిన గౌడకులస్తులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో నిర్మించే పునర్నిర్మాణానికి విరాళం కోరారు. ఈ మేరకు ఆయన రూ.50 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దూసరి గణపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గైని ప్రవీణ్ కుమార్, గౌడ కుల పెద్దలు ఆకుల ఇస్తారు, ఆకుల కృష్ణ, దూసరి వెంకన్న, గైని కృష్ణ, మచ్చుపాటి వెంకన్న, గైని సతీష్, బాలగోని అనిల్, గైని సోమశేఖర్, తీరాల శ్రీకాంత్ పాల్గొన్నారు.





# సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలి

### – కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్

**జనగామ, మన చౌరాస్తా :** మత విద్వేషాలు రెచ్చగొడుతున్న మతోన్మాదుల దౌర్జన్యాలను యువతరం ప్రతిఘటించాలని, ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో సామాజిక శక్తులు కార్మికులతో కలిసి రావాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా ప్రజా సంఘాల కార్యక్రమంలో తుటి దేవదానం అధ్యక్షతన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మనువాద కార్పొరేట్ విధానాలతో దేశంలో ఓవైపు మత విద్వేషాలు పెట్రేగిపోతున్నాయని, అమాయక యువతరం బలవుతున్నారని అన్నారు. దళితులపై దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ అసమానతలను పెంచి పోషించటం జరుగుతుందన్నారు. విద్వేషాలతో దేశంలో ప్రజల మధ్య అభద్రత ఏర్పడుతుందన్నారు. మనువాద, కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిస్తూ రాజ్యాంగ రక్షణ ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మన ఆధునిక భారతావని నిర్మాతలై పూలే, అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. కార్యక్రమంలో మబ్బు ఉప్పలయ్య, ఎండి హతియా సుల్తానా, గడ్డం యాదగిరి, కాకర్ల రమేష్, గోగుల లక్ష్మి, కాకర్ల చిన్న సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ గ్రామ కమిటీ ఏకగ్రీవం

**చేర్యాల, మన చౌరాస్తా :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆకునూరు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ శాఖ కార్యదర్శిగా పోషబోయిన పరమ శేఖర్, సహాయ కార్యదర్శిలుగా కడుదూరి పుల్లారెడ్డి, బోయిని మల్లేశం, కోశాధికారిగా మీనుగు బాలరాజు, కార్యవర్గ సభ్యులుగా అమరగొండ నర్సింహులు, బూరుగుల వీరయ్య, తోకల వెంకటేష్ యాదవ్, దొమ్మాట వినయ్, కళ్లెం రాములు, గుడిసె మల్లేశం, బోయిని రాజు, ఉడుత సత్యనారాయణ, కౌన్సిల్ సభ్యులుగా ఎర్ర అశోక్, ఉడుత మహేందర్, బూర సీత రామయ్య, కోయినేని మహేందర్, కడారి రాజు, కోయినేని వినయ్ కుమార్, కోయినేని యాదయ్య, పుల్లని ప్రకాశం, కడారి సాయిబాబా 21మందితో కమిటీని ఎన్నికున్నట్లు ప్రకటించారు. తమ ఎన్నికకు కృషి చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మటన్ ముక్క గొంతులో ఇరుక్కుని వృద్ధుడు మృతి

మహబూబాబాద్, మన చౌరాస్తా : గొంతులో మటన్ ముక్క ఇరుక్కొని అస్వస్థతకు గురై వృద్ధుడు మృతిచెందిన ఘటన మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తతండాలో జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట శివారు డీసీ తండాకు చెందిన జాటోత్ లక్ష్మణ్ (68) కొత్త తండాలో దుర్గా మాత పండుగ కోసం బంధువుల ఇంటికి వచ్చాడు. భోజనం చేసే క్రమంలో మటన్ ముక్క గొంతులో ఇరుక్కోవడంతో హుటాహుటిన ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్న సమయంలో మృతి చెందాడు. లక్ష్ లక్ష్మణ్ మృతితో డీసీ తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.